అన్నట్టు కొన్ని కళ్ళు. 'మేనేజ్ చేసుకోడం ఎరుగని అమాయకుడా! లోకజ్ఞానం అలవర్చుకోరా' అనుభవాన్ని రంగరించుకొని అసలు విషయం ఇదే అన్నట్టు చూసే కళ్ళు.

'వెధవ గుమస్తా ఉద్యోగం ప్రతివాడికీ లోకువే. ఎవడు ఆలస్యంగా వచ్చినా ఫరవాలేదు. కాని, తనమీదే యెందుకిలా విరుచుకొని పడతాడు? ఖర్మకాలి ఈ రోజు నేనొక్కడ్నే ఆలస్యంగా రావాలా?'

'అటు యింటి సమస్యలు ఆఫీసుకు తొందరగా రానీయవు, ఇటు ఆఫీసు గొడవలు సుఖంగా యింటికి పోనీయవు. పని అందరికంటె తొందరగా చేసినా గుర్తింపు వుండదీ ఆఫీసరుకి. టైముకి వచ్చి బసవరాజులా రోజంతా నిద్రపోయినా ఫరవాలేదు. అయినా బసవరాజుకి టైపిస్టు ఉద్యోగం రావడానికి యేదో మంత్రిగారు కారణమని చెప్పుకొంటారు అందరూను. ఆఫీసరు పనేమయినా బసవరాజు చేతిలోవుందేమో!'

సాయంత్రం ఆఫీసు వదిలాక ఒంటరిగా. తిరికగా నడుస్తూ ఇంటికి ప్రయాణం చేస్తున్నాడు గుర్నాథం.

'పాపం ఏం విసుక్కోకుండా అయిదు సంవత్సరాలనుంచి చాకిరీ చేస్తోంది విశాలి. ఇదిగో నీ శ్రమకి నా కానుక అని ఏనాడూ మంచి చీరైనా కొని ఇవ్వలేకపోయాను. కనీసం మాటవరసకైనా కొనిస్తానులే అనలేకపోయాను.వెధవ గుమాస్తా బతుకు ఏమివ్వగలదు. కావాలనుకుంటే దాని ఒళ్ళో తల పెట్టుకొని ఏడ్వగలను. అది తప్ప మరో ఆస్తి ఏది?'

గుర్నాథం ఇంటికి చేరుకున్నాడు.

పక్కింటి రామలక్ష్మిగారు గుర్నాథాన్ని చూసి పైట సర్దుకొని లోనికి పోయింది. వాకిట్లో ఆడుకొంటూన్న పిల్లలు గుర్నాథాన్ని చూసి, 'అమ్మా నాన్నగారొచ్చారే' అంటూ గభాల్న వచ్చి గుర్నాథం మెడ పట్టుకొని వేళ్ళాడుతూ తండ్రిని ముద్దుల్లో ముంచేశారు. వరండాలో కూర్చొని బొమ్మలు గీస్తూన్న పెద్ద కొడుకు పరమేశం, తండ్రిని చూసి గబగబా పుస్తకం తీసి చదువుకోవడం మొదలుపెట్టాడు.

గుమ్మంలో గృహలక్ష్మి విశాలి చిరునవ్వుతో స్వాగతం పలుకుతూంది.

గుర్నాథం ఇంట్లో అడుగుపెట్టాడు.

"నాన్నగారూ! మేం పది నిమిషాలు ఆడుకొంటామండి. ఆడుకోమంటారా?"

"నాన్నగారూ! మీ రాఫీసునుంచి రాగానే గుర్తు చెయ్యమన్నారే! ఆ పని నేనే చేసేశాను."

"ఏవండీ పక్కింటి సుభద్రమ్మగారింట్లో పేరంటం జరుగుతోంది వెళ్ళమంటారా? మిమ్మల్నడిగి వెళ్దామని యింతసేపు ఏ నిర్ణయానికీ రాకుండా కూర్చున్నాను."

గుర్నాథం కళ్ళల్లో నీళ్ళు నిండుకున్నాయి. అంతు తెలియని ఆనందం, గర్వం అతనిలో చోటు చేసుకొన్నాయి. గోడకి చిన్నప్పుడు తను రాజుగారి వేషంలో తీయించుకొన్న ఫొటో తన వంకే చూస్తున్నట్టుంది.

---

**ఉగాది మినీకథల పోటీలో రెండవ బహుమతి రు. 150/- పొందిన కథ**

---

కాఫీ తాగి బయటపడ్డాం నేను, సుబ్బారావు. సినిమాకి వెడదామా వద్దా అనుకుంటుంటే కనబడ్డాడు ఆనందరావు.




సుబ్బారావు పరిచయాలు మొదలుపెట్టాడు. "ఇతను ఆనందరావని నీకు చెప్పానుగా 'తెలుగు నేల' సబ్ ఎడిటర్ ...." అతను నా గురించి చెప్పబోతుంటంగా ఓ కుర్రాడు_దాదాపుగా పన్నెండేళ్ళు వుంటాయి - మా మధ్యలోకి వచ్చాడు. వచ్చి "బాలానగర్ ఎటాపోవాలి?" అని అడిగాడు నన్ను ఉద్దేశించి.

నేను వెంటనే జవాబు యివ్వలేదు. వాడి వంకే చూశాను. బట్టలు కొద్దిగా మాసిపోయి వున్నాయి. కాళ్ళు బాగా దుమ్ము కొట్టుకుపోయి వున్నాయి. నాకు బాలానగర్ ఎక్కడో తెలుసుగాని, అక్కడనుంచి—చిక్కడపల్లినుండి ఎలా వెళ్ళాలో తెలియదు. అందుకనే "చాలా దూరం" అన్నాను.

"బస్సులో వెడతావా?" సుబ్బారావు అడిగాడు.

కుర్రాడికి కన్నీళ్ళు వచ్చాయి. "ఉప్పల్‌నుంచి నడిచి వస్తున్నాను. మహబూబ్‌నగర్ నుంచి మా అయ్య,మా అన్న దగ్గరికివెళ్ళి పైసలు తెమ్మని పంపాడు. మా అన్న ఉప్పల్‌లో పని చేస్తు

## నా జీవిత విశేషాలూ, విషయాలు

1952 డిశెంబరు 7న మచిలీపట్నంలో పుట్టాను. విశాఖపట్నంలో చదివి కెమికల్ యింజనీరునై ప్రస్తుతం రీజనల్ రీసెర్చ లాబొరేటరీ (హైదరాబాద్)లో ఉద్యోగం చేస్తున్నాను.

నవ్వటంకంటే నవ్వించటం, రాయటం కంటే చదవటం యిష్టం. ఏదయినా చదవటానికి యిష్టపడతానుగాని, ఇష్టపడుతూ చదివేది రాచకొండ, కొడవటిగంటి, రంగనాయకమ్మ, పురాణం సీత (ఇల్లాలి ముచ్చట్లు), ముళ్ళపూడి, ఓడ్‌హవుస్, హెన్రీ సిసిల్, ఆర్థర్ హైలీ, యిర్వింగ్ వాలస్ ల రచనలు.

ఇంతవరకూ రెండు హాస్య నవలలు, డజనువాకా కథలు ప్రచురితమయ్యాయి- రెండు నవలలూ, మొదటి అయిదు కథలు "ఆంధ్రజ్యోతి" వీక్లీ ద్వారా!

—ప్రకాష్

## మినీ కథ గురించి...

యువతరాన్ని ప్రోత్సహించే నిమిత్తం మేము నిర్వహించిన 1981 ఉగాది మినీ కథల పోటీలో పాల్గొన్న కొత్తతరం రచయితలకూ, రచయిత్రులకూ మా ఉగాది శుభాకాంక్షలు!

ఈ పోటీకి ఎనిమిదివందల మినీ కథలు వచ్చాయి. ప్రారంభ దశలో వున్న వారి దగ్గరనుంచి చేయి తిరిగినవారి వరకు ఎందరో పాల్గొన్న ఈ పోటీలో మినీ కథ స్వరూప స్వభావాల రూప కల్పనకు ఇందులో బహుమతులు గెలుచుకున్న కథలు ఏ మేరకయినా తోడ్పడగలిగితే మా కృషి ఫలించినట్లే. మినీ కథ పెద్ద కథకు హ్రస్వరూపం ఎంతమాత్రం కాదు. అది ఒక స్ఫూర్తి నివ్వాలి. పూర్వం స్కెచ్‌లు, గల్పికలు వచ్చాయి. కాని, వాటికి భిన్నమైన ఈ ప్రక్రియ యిప్పుడిప్పుడే యువతరం చేతుల్లో రూపు దిద్దుకొంటున్నది.

—ఎడిటర్

న్నాడు- ఇల్లు కట్టే మేస్త్రి దగ్గర. అక్కడికి పోతే మేస్త్రితో పోట్లాడి బాలానగర్‌కి వెళ్ళిపోయాడని చెప్పారు. అన్నని కల్సి పైసలు తీస్కోవాలి" అన్నాడు.

సుబ్బారావు ప్రశ్నకి అది జవాబు కాదు. అందుకనే "పైసలు లేవా?" అని అడిగాడు.

వాడి ఏడుపు ఎక్కువైంది. ఏడుస్తూ జరిగింది చెప్పాడు. టికెట్ కొనిచ్చి వాడి నాన్న యిక్కడకి పంపాడుట. వాళ్ళ అమ్మ హాస్పిటల్లో ఉందిట. ఎనభై రూపాయలు అడిగి తీసుకురమ్మనమని, టికెట్ డబ్బులు అన్న యిస్తాడు కదా అని అన్నాడుట వాళ్ళ నాన్న. పొద్దున రైలు దిగిన దగ్గర్నుంచి యిప్పటిదాకా నడుస్తూనే వున్నాడుట.

"భోజనం చేశావా?" నేను అడిగాను.

"మా అన్న దోస్త్ రెండు రొట్టెలు యిచ్చాడు ఉప్పల్‌లో" అన్నాడు జేబులోంచి మిగిలిన అరరొట్టె బయటకి తీసి చూపిస్తూ.

"బాలానగర్లో మీ అన్న యెక్కడ వున్నాడో తెలుసా?" సుబ్బారావు అడిగాడు.

వాడు అడ్డంగా తల వూపాడు.

నాకు జాలి వేసింది. వాడికి బాలానగర్ వెళ్ళటానికి కావల్సిన డబ్బులు యిచ్చి, డైరెక్షన్స్ చెప్పినా అక్కడ వాడు వాడి అన్నని కలవగలడా? కలవకపోతే చిన్న పిల్లాడు వాడేం చెయ్యగలడు?

"బాబూ! పొద్దుట్నుంచి చచ్చిపోతున్నాను. ఎవర్నీ ఏం అడగలేదు. నన్ను మా వూరు పంపండి చాలు. ఇక ఇట్లా రాను...." ఆ తరువాతి మాటలు ఏడుపులో కలసిపోయాయి.

మేం ముగ్గురం ముఖాలుచూసుకున్నాం. ఆలోచిస్తే అదే మంచిదనిపించింది. అప్పటికే బాగా చీకటిపడింది. వాడి అన్న దొరకకపోతే? ఈ మహా నగరంలో యీ అమాయకుడు అటూ, యిటూ తిరగటం కంటే వూరువెళ్ళిపోవటమే మంచిది.

"ఇదుగో ఈ రెండ్రూపాయలు తీస్కో!" అన్నాడు ఆనందరావు వాడితో మొదటిసారిగా మాట్లాడుతూ.

వాడు మాట్లాడకుండా తీసుకున్నాడు.

"టికెట్ ఎంత?"

"నాలుగు బాబూ!"

సుబ్బారావు యింకో రెండు యిచ్చాడు. నేనో రెండు రూపాయలు యిచ్చి "ఏమన్నా తిను" అన్నాను.

"మీరు చాలా మంచివారు బాబూ! ఇంకొకరయితే నన్నేం చేసేవారో! ఆకల్తో చచ్చిపోయి వుండేవాడ్ని."

అంతలో స్టేషన్ పోయే బస్సు వస్తే వాడ్ని అందులో యెక్కించాం.

"ఇటువంటి వాళ్ళే యిట్లాంటి పరిస్థితుల్లో యిరుక్కుని ఏ జేబు దొంగలగానో, క్లీనర్‌లగానో మారిపోతారు - సాయపడే వాళ్ళు లేక" అన్నాడు సుబ్బారావు.

నేను ఆలోచనలో పడ్డాను. వాడు మోసగాడా అన్న అనుమానం వచ్చింది. బలంగా కాదు అనిపించినా పైకి చెప్పాను నా సందేహం.

సుబ్బారావు కాదు అన్నాడు. "వాడు మనల్ని ముందుగా డబ్బులు అడగలేదు. బాలానగర్‌కి దారి అడిగాడు. మనం అన్ని ప్రశ్నలు వెయ్యకపోతే అసలు విషయం తెలిసేదికాదు. సాధారణంగా మోసగాళ్ళు సింపుల్‌గా వుండే కథ చెప్తారు. వీడు చాలా కాంప్లికేటెడ్ కథ చెప్పాడు. అయినా డిటైల్సన్నీ ఎంతో అతికినట్లు సరిపోతున్నాయి. దానికితోడు వాడి జేబులోని సగం రొట్టె మాటేమిటి?" అన్నాడు షెర్లాక్ హోమ్స్‌లాగా.

ఆనందరావు నవ్వాడు. "ఒక నెల క్రితం అనుకుంటా వీడు నాకు మలక్‌పేటలో కనబడి యిదే కథ చెప్పాడు. అయితే అప్పుడు వాడి అన్న సరూర్‌నగర్‌లో వున్నాడుట. అక్కడ్నించి చార్మినార్ దగ్గరికి వెళ్ళిపోయాడని తెలిసి అటు వెడుతూ దాల్లో నన్ను కలిశాడు. అదీ తేడా!" అన్నాడు.

నాకు ముందుగా ఆ కుర్రాడిమీద కోపం వచ్చింది. తర్వాత ఆనందరావు మీద కోపం రావడం మొదలయింది. "మీరు అదివరకూ దెబ్బతిని మళ్ళీ వాడికి రెండ్రూపాయలు ఎందుకు యిచ్చారు?" అన్నాను.

ఆనందరావు మళ్ళీ నవ్వాడు. "ఏమాత్రం సహజంగా వుండని, నమ్మలేని కథలకు వారం వారం అరవై రూపాయలు చొప్పున యిస్తున్నాం— సంవత్సరానికి ఒకసారి వేల రూపాయలు యిస్తున్నాం. ఇంత మంచి కథకు రెండ్రూపాయలు చాలా తక్కువ పారితోషికం కాదా?"

